
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 189 | శనివారం 14 నవంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-

పంచాయతీ ఎన్నికల్లో కొత్త నిబంధన..

ఎడమ చేతి చిటికెన వేలికే సిరా!

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో చూపుడు వేలికి గుర్తు వేయడమే కారణం

మూడు విడతల పోలింగ్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లకు సిరా గుర్తు వేసే విధానంలో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్పు చేసింది. ఇకపై ఓటర్ల ఎడమ చేతి చిటికెన వేలికి సిరా గుర్తు వేయాలని ఆదేశించింది. ఇటీవల జరిగిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో చూపుడు వేలికి సిరా గుర్తు వేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. గత ఎన్నికల్లో వేసిన సిరా గుర్తు ఇంకా చెరిగిపోకపోవడంతో ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా, పోలింగ్ సమయంలో గందరగోళం చోటుచేసుకోకుండా ఈ మార్పు చేపట్టింది.



చూపుడు వేలిపై గుర్తు ఉండే అవకాశం

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ఓటు వేసిన సమయంలో చాలామంది ఓటర్ల ఎడమ చేతి చూపుడు వేలికి సిరా గుర్తు వేశారు. ఆ గుర్తు గ్రామ పంచాయతీ ఎన్నికల నాటికి కూడా కనిపించే అవకాశం ఉంది. మళ్లీ అదే వేలికి సిరా వేస్తే గుర్తింపు విషయంలో సమస్యలు తలెత్తవచ్చని ఎన్నికల సంఘం భావించింది. అందుకే ఈసారి ఎడమ చేతి చిటికెన వేలికి సిరా గుర్తు వేయాలని నిర్ణయించింది.

మూడు విడతల్లో పోలింగ్

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించనున్నారు. షెడ్యూల్ ప్రకారం నవంబర్ 26న తొలి విడత, నవంబర్ 29న రెండో విడత, డిసెంబర్ 2న మూడో విడత పోలింగ్ జరగనుంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. సిరా గుర్తు వేసే నిబంధనను అన్ని పోలింగ్ కేంద్రాల్లో తప్పనిసరిగా అమలు చేయాలని సూచించింది.

తొలి విడత ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. నవంబర్ 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. నవంబర్ 21న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగియనుంది. నవంబర్ 26న పోలింగ్ నిర్వహించి, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. అవసరమైన చోట నవంబర్ 27న రీపోలింగ్ నిర్వహించే అవకాశం ఉంది.

ఒకే వ్యక్తి రెండుసార్లు ఓటు వేయకుండా..

ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడటం, ఒకే వ్యక్తి రెండుసార్లు ఓటు వేయకుండా నిరోధించడం సిరా గుర్తు ప్రధాన ఉద్దేశం. గత ఎన్నికల్లో ఉపయోగించిన వేలికి భిన్నంగా మరో వేలికి గుర్తు వేయడం ద్వారా పోలింగ్ సిబ్బందికి స్పష్టత లభించనుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన తాజా ఆదేశాలతో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఈ విధానం అమల్లోకి రానుంది.

ఉత్తరాంధ్రకు మరో తుపాను ముప్పు

18, 19 తేదీల్లో భారీ వర్షాలు

(అంకుశం, అమరావతి, నవంబర్ 11):



అర్నబ్, మురసు తుపాన్లతో అతలాకుతలమై ఇంకా తేరుకోని ఏపీకి మరో తుపాను గండం ముంచుకొస్తోంది. ఈ నెల 18, 19 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న సుస్పష్టమైన అల్పపీడనం వాయువ్యదిశగా కదులుతూ మరి కొన్ని గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని విశాఖలోని తుపాను హెచ్చరికల కేంద్రం అధికారి వెంకన్నదొర తెలిపారు. వాయుగుండం ఈ నెల 16న తుపానుగా మారి, 18న ఉదయానికి తీవ్ర తుపానుగా బలపడనుంది. దీని ప్రభావంతో రెండు రోజులు ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు పడనున్నాయి. 18న శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాలు, 19న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, పార్వతీపురం మన్యం, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాలో ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రత

నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేలా ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాం

జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్,

అంకుశం న్యూస్ పుట్టపర్తి నవంబర్ 14




శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో అన్ని నియోజకవర్గాలలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రజలందరూ ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడానికి పోలీస్ శాఖకు సహకరించాలని సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కోరారుత్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, ధర్మవరం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఆదివారం నుంచి ప్రారంభం కానున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు పోలీస్ శాఖ అన్ని విధాలా సిద్ధమైంది.

నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టి, అన్ని కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వివరించారుకేంద్రాల పరిసర ప్రాంతాల్లో నిరంతర పోలీస్ నిఘా కొనసాగించడంతో పాటు, పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించేలా ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను అందుబాటులో ఉంచారు.భద్రతా ఏర్పాట్లలో ప్రత్యేక చర్యలు డ్రోన్ల ద్వారా నామినేషన్ కేంద్రాల పరిసర ప్రాంతాల పర్యవేక్షణ. సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా. నామినేషన్ కేంద్రాల వద్ద తగినంత పోలీస్ సిబ్బందితో బందోబస్తు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు. తీసుకున్నామని ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు పరిస్థితులకు అనుగుణంగా తక్షణ స్పందనకు పోలీస్ సిబ్బంది అప్రమత్తత. నామినేషన్ల స్వీకరణ నుంచి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, ఆదేశించారు. అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి గొడవలు, ఘర్షణలు లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదని ఎస్పీ సతీష్ కుమార్ సూచించారు. ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగేందుకు ప్రజలు, అభ్యర్థులు పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

రూ. 10.43 కోట్ల విలువైన సరుకుల స్వాధీనం

నిత్యావసర వస్తువుల నిల్వలపై విజిలెన్స్ తనిఖీలు



కపిలేశ్వరాలయంలో భక్తిశ్రద్ధలతో శ్రీ ధర్మశాస్త్ర స్వామివారి హోమం

అంకుశం న్యూస్ తిరుపతి నవంబర్ 14

తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో నెల రోజుల పాటు నిర్వహిస్తున్న కార్తీక మాస హోమ మహోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ ధర్మశాస్త్ర స్వామివారి హోమం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా యాగశాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విశేష పూజలు, హోమం, మహాపూర్ణాహుతి, కలశ ఉద్వాసన, స్వామివారికి నివేదన, హారతి నిర్వహించారు.

నవంబరు 15న శ్రీ నవగ్రహ హోమం

హోమ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ నవగ్రహ హోమం నిర్వహించనున్నారు. నేడు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామివారి దివ్య కల్యాణం ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి దివ్య కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. గృహస్తులు రూ.500 చెల్లించి ఈ కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. పాల్గొనే దంపతులకు ఒక ఉత్తరీయం, ఒక రవికెతో పాటు అన్నప్రసాదం అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ దామోదరం, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



గిగ్ వర్కర్లకు 12 హామీలు

- రాహుల్ గాంధీ చేతుల మీదుగా సంక్షేమ పథకం ప్రారంభం
- ప్రమాద బీమా, వైద్య భద్రత.. ప్రత్యేక గుర్తింపు కార్డులు
- విశ్రాంతి కేంద్రాలు, ఉచిత వైఫై సౌకర్యం కల్పిస్తామని హామీ





25 లక్షల ఉద్యోగాల కల్పనే చంద్రన్న సంకల్పం

అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 14 విశాఖపట్నంలో రెండు రోజుల పాటు ఘనంగా జరిగిన సీఐఐ అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి విజన్, పాలనాదక్షతకు నిదర్శనమని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి అనుభవం, దార్శనికతకు, యువ నాయకుడు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి కార్యాచరణ తోడవడంతో అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. విశాఖ సీఐఐ సదస్సు ద్వారా సుమారు రూ. 9.89 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదరడం రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి గొప్ప ముందడుగు అని అన్నారు. ఈ పెట్టుబడుల ద్వారా లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని, రాష్ట్రంలో పారిశ్రామిక రంగం కొత్త పుంతలు తొక్కనుందని పేర్కొన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, వేగవంతమైన అనుమతులు, పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ భరోసా వంటి అంశాలు ఏపీని పెట్టుబడులకు అత్యంత అనుకూల రాష్ట్రంగా నిలబెడుతున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు యువతకు 25 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందన్నారు. పరిశ్రమల స్థాపనతో పాటు నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ యువతకు మెరుగైన భవిష్యత్తును అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. అనంతపురం జిల్లాలోనూ రక్షణ రంగ పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు గారి ఆలోచన ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కీలకమని ఎమ్మెల్యే దగ్గుపాటి పేర్కొన్నారు. పరిశ్రమలు వస్తే స్థానిక యువతకు ఉద్యోగాలు, వ్యాపారులకు ఉపాధి, రైతులకు అనుబంధ రంగాల్లో ఆదాయం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పారిశ్రామిక రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిన్నదని విమర్శించారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు తన అనుభవంతో రాష్ట్రానికి మళ్లీ పెట్టుబడుల విశ్వాసాన్ని తీసుకొస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని హితవు పలికారు. విద్యారంగంలోనూ కూటమి ప్రభుత్వం సమూల సంస్కరణలు చేపడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తోందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో పెట్టి విద్యార్థులను ఇబ్బందులకు



గురిచేశారని, విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించిన జగన్ రెడ్డి పాలనను ప్రజలు మరచిపోలేరని విమర్శించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం అంటే కేవలం పారిశ్రామిక అభివృద్ధి మాత్రమే కాదు.. లక్షలాది కుటుంబాలకు ఉపాధి, ఆర్థిక భరోసా కల్పించడం. సంపద సృష్టించి ఆ ఫలాలను పేదలకు అందించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సంకల్పానికి విశాఖ సీఐఐ సదస్సు విజయవంతమైన నిదర్శనం. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ యువతకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు ధీమా వ్యక్తం చేశారు.

గిగ్ వర్కర్లకు 12 హామీలు



-మొదటిపేజీ తరువాయి

కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

ప్రత్యేక గుర్తింపు కార్డులు.. సంక్షేమ బోర్డు

గిగ్ వర్కర్లకు ప్రభుత్వం తరఫున ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయనున్నారు. వారి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయనున్నారు. కార్మికుల వివరాలను అధికారికంగా నమోదు చేసి, వారి సేవలు, సంక్షేమ ప్రయోజనాలను పర్యవేక్షించే వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనికోసం ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది.

ప్రమాద బీమా.. వైద్య భద్రత

విధుల్లో ఉన్న సమయంలో ప్రమాదాలకు గురైతే గిగ్ వర్కర్ల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రమాద బీమా సదుపాయం కల్పించనున్నారు. కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులకు వైద్య భద్రత కల్పించే అంశాన్నీ ఈ పాలసీలో చేర్చారు. ఇప్పటివరకు అసంఘటిత రంగ కార్మికులుగా గుర్తింపు పొందిన పలువురు గిగ్ వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నది ఈ విధానం ఉద్దేశం.

విశ్రాంతి కేంద్రాలు.. ఉచిత వైఫై

రోజంతా రోడ్లపై తిరుగుతూ విధులు నిర్వహించే డెలివరీ బాయ్స్, క్యాబ్ డ్రైవర్లకు విశ్రాంతి తీసుకునే అవకాశం కల్పించేందుకు నగరంలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఈ కేంద్రాల్లో ఉచిత వైఫై సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. పని ఒత్తిడి మధ్య కొంతసేపు సేదతీరేందుకు, అవసరమైన సమాచారాన్ని పొందేందుకు ఈ కేంద్రాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

కార్మికుల డేటాకు అధికారిక గుర్తింపు

పెద్ద కంపెనీల వద్ద తమ సేవలకు సంబంధించిన సమాచారం ఉన్నప్పటికీ, గిగ్ వర్కర్ల వ్యక్తిగత వివరాలు, పని పరిస్థితులు, సమస్యలకు సంబంధించిన సమగ్ర సమాచారం అందుబాటులో ఉండటం లేదని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. ఇకపై ప్రతి గిగ్ వర్కర్ వివరాలను అధికారికంగా నమోదు చేసి, అవసరమైనప్పుడు సులభంగా గుర్తించే విధంగా వ్యవస్థను రూపొందించనున్నట్లు తెలిపారు. కార్మికులను కేవలం సేవలందించే వ్యక్తులుగా కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక భాగస్వాములుగా గుర్తించాలని అన్నారు.

కార్పొరేట్ సంస్థల తీరుపై రాహుల్ విమర్శలు

గిగ్ వర్కర్లను కార్పొరేట్ సంస్థలు బానిసలుగా మార్చే ప్రయత్నాలను సహించబోమని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు, గౌరవం, భద్రత కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్మికుల హక్కులను కాపాడటంతో పాటు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ సంక్షేమ విధానాల లక్ష్యమని పేర్కొన్నారు.

బీజేపీని ఓడిస్తాం.. సత్యం, అహింసతోనే

మరోవైపు హైదరాబాద్‌లో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లోనూ రాహుల్ గాంధీ పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలోని బీజేపీని ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అయితే మోదీ, అమిత్ షాలను ఆగ్రహం, విద్వేషం, హింసతో ఎదుర్కోలేమని వ్యాఖ్యానించారు. సత్యం, అహింస, ప్రేమ మార్గంలోనే రాజకీయంగా వారిని ఓడించగలమని అన్నారు. ఢిల్లీ వీధుల్లో ఈ విషయాన్ని నిరూపించామని పేర్కొన్నారు.

గిగ్ వర్కర్లకు కొత్త ఆశలు

ఇప్పటివరకు ఉద్యోగ భద్రత, బీమా, వైద్య సదుపాయాలు వంటి ప్రాథమిక ప్రయోజనాలకు దూరంగా ఉన్న గిగ్ వర్కర్లకు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఈ పాలసీ కొత్త ఆశలు కల్పిస్తోంది. అయితే 12 హామీల అమలుకు సంబంధించిన మార్గదర్శకాలు, అర్హతలు, బీమా పరిమితులు, సంక్షేమ నిధి నిర్వహణ, విశ్రాంతి కేంద్రాల ఏర్పాటు వంటి వివరాలు స్పష్టమైతే పథకం ప్రయోజనాలు మరింత సమర్థంగా అందే అవకాశం ఉంది.

అనకాపల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..
మృతుల కుటుంబాలను పరామర్శించిన అనిత



అనకాపల్లి జిల్లా ఎస్. రాయవరం మండలంలో శనివారం విషాదం చోటుచేసుకుంది. కొత్త పోలవరం గ్రామం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో గాయపడి విశాఖపట్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పరామర్శించారు. పోలీసుల సమాచారం ప్రకారం... ఎస్. రాయవరం మండలం గుర్రంపేట గ్రామానికి చెందిన ఆరుగురు యువకులు కారులో పోలవరం వెళ్లారు. సరదాగా గడిపి తిరిగి వస్తుండగా, కొత్త పోలవరం వద్ద కారు అతివేగం కారణంగా అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ తీవ్ర ప్రమాదంలో కురందాసు శ్రీను, కోర్ని శ్రీను అనే ఇద్దరు యువకులు ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో కురందాసు ప్రసాద్, బొట్టా సురేంద్ర, కురందాసు శివ, కురందాసు అశోక్ తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో నలుగురినీ అత్యవసర చికిత్స నిమిత్తం విశాఖపట్నంలోని ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న హోం మంత్రి వంగలపూడి అనిత ఈరోజు ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ఎలాంటి లోటు లేకుండా అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని వైద్యులకు, అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం కొత్త పోలవరంకు వెళ్లి ఘటనా స్థలిని పరిశీలించారు. ఈ తర్వాత నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతుల కుటుంబాలను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

కాకినాడ మేయర్ పీఠంపై ఉత్కంఠ



-మొదటిపేజీ తరువాయి

చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్న వైసీపీ, ఆ దిశగా వేగంగా పావులు కదిపింది. నగరానికి చెందిన ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ కాద వెంకటరమణ తన కుటుంబంతో సహా మాజీ ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో పార్టీలో చేరారు. ఇదే అదనుగా, ఆయన కుటుంబానికి చెందిన కాద సత్యశ్రీని కాకినాడ వైసీపీ మేయర్ అభ్యర్థిగా జగన్ ప్రకటించారు. నగరంలో మంచి పేరున్న వైద్యుల కుటుంబం కావడం, సామాజిక సమీకరణాల్లో భాగంగా బలమైన శెట్టి బలిజ వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం ఇవ్వడంతో వైసీపీ కొత్త రాజకీయ లెక్కలకు తెరతీసింది. దీంతో వార్డు అభ్యర్థులు కూడా నామినేషన్లకు సిద్ధమవుతున్నారు. మరోవైపు, కూటమి పొత్తుల్లో భాగంగా కాకినాడ మేయర్ స్థానం జనసేన పార్టీకి దక్కింది. అయితే, పార్టీ నుంచి ఎవరు బరిలోకి దిగుతారనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రస్తుతం జనసేన తరఫున గుత్తుల వెంకట శుభ, చొల్లంగి సుబ్బలక్ష్మి, కడలి ఈశ్వరి పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. అయితే, కాకినాడ మేయర్ పదవిని తీసుకోవాలా? లేక దానికి బదులుగా తూర్పు గోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి మారాలా? అనే దానిపై జనసేన పార్టీలో అంతర్గతంగా చర్చ జరుగుతున్నట్లు సమాచారం. కాకినాడను తమ కంచుకోటగా భావించే జనసేన, ఈ ఎన్నికల్లో గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తోంది. తొలి విడత మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ప్రభంజనం సృష్టించిన నేపథ్యంలో, కాకినాడ కార్పొరేషన్‌ను గెలవడం వైసీపీకి అత్యంత కీలకంగా మారింది. అదే సమయంలో తమ పట్టు నిలుపుకోవాలని కూటమి భావిస్తోంది. ఇటీవల కార్పొరేషన్‌లో విలీనమైన ఆరు కొత్త పంచాయతీల ఓటర్లు ఈ ఎన్నికల్లో నిర్ణయాత్మక పాత్ర పోషించనున్నారు. ఈ నేపథ్యంలో ఇరుపక్షాల వ్యూహ ప్రతివ్యూహాలతో కాకినాడ మేయర్ ఎన్నికల పోరు రసవత్తరంగా మారింది.

ఈనెల 19న రాప్తాడు ఎంపీపీ, ఉపాధ్యక్ష, కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికలు



రాప్తాడు అంకుశం న్యూస్ సవంబర్ 14 మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసిందని ఎన్నికల రిటర్నింగ్ సహాయ అధికారి, రాప్తాడు ఎంపీడీవో బి.విజయలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19న మండల ప్రజా పరిషత్ ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రక్రియను చేపట్టి, . ఆ రోజు ఉదయం 10 గంటలలోపు కో-ఆప్షన్ సభ్యుని పదవికి నామినేషన్ల స్వీకరణ, అనంతరం మధ్యాహ్నం 12 గంటలలోపు పరిశీలన జరిపి, 12 గంటలకు చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని, వెంటనే ఎంపీటీసీ సభ్యుల ప్రమాణస్వీకారం తర్వాత కో-ఆప్షన్ సభ్యుని ఎన్నిక నిర్వహించి, ప్రక్రియ పూర్తయిన వెంటనే ఫలితాలను వెల్లడిస్తామన్నారు. ?కో-ఆప్షన్ సభ్యుని ఎన్నిక పూర్తయిన అనంతరం, అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహించి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుల ఎన్నికలను చేపట్టనున్నామన్నారు. ఒకవేళ అనివార్య కారణాల వల్ల 19వ తేదీన ఈ ఎన్నికలు నిర్వహించలేని పక్షంలో, మరుసటి రోజు అనగా ఈ నెల 20వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసిందన్నారు. కావున సంబంధిత మండల ప్రజా పరిషత్ సభ్యులందరూ నిర్దీత సమయానికి ప్రత్యేక సమావేశానికి హాజరై ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని కోరారు.

ధర్మవరం రైతు బజారు లో బియ్యం కోసం బారులు తీరిన ప్రజలు

వాగ్వాదం తో కౌంటర్ మూసివేత



అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 14 ధర్మవరం ప్రజా సౌకర్యం కోసం ప్రభుత్వం రైతు బజారు లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి బియ్యం రూ 1300 లకే విక్రయిస్తున్నారు. 26 కిలోల బియ్యం ప్యాకెట్ రూ 1300 లకే ఇస్తున్నారు.అయితే కౌంటర్ లో 448 బస్తాలు బియ్యం ఉండడం తో రద్దీ గా విచ్చేసిన జనం గొడవ తో కౌంటర్ మూసివేశారు శనివారం బియ్యం కొనుగోలు చేసేందుకు అధికంగా జనం రావడం తో ఈ బియ్యం కౌంటర్ వద్ద రద్దీ ఏర్పడడం తో తాత్కాలికశీగా మూసివేశారు.

ఆపదలో ఉన్న ఉద్యోగి కుటుంబానికి పరామర్శ



అంకుశం న్యూస్ -- రాయదుర్గం, నవంబర్ 14: హీరేహాళ్ మండలం హులికల్ గ్రామానికి చెందిన నాగరాజు బ్రెయిన్‌డెడ్ కోమా స్థితిలో బళ్లారిలోని విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాయదుర్గం నియోజకవర్గ ఇంచార్జ్ మంజునాథ్ గౌడ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కర్ణాటక రాష్ట్రం రాంపురలోని ఆరాధ్య బజాజ్ షోరూంలో నాగరాజు గత నాలుగేళ్లుగా మెకానిక్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా బండి యశస్వి, కురుబ వంశీ, అజయ్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

రూ. 10.43 కోట్ల విలువైన సరుకుల స్వాధీనం

(అంకుశం, అమరావతి, నవంబర్ 14): సిండికేట్ గా ఏర్పడి కొందరు వ్యాపారులు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. దీంతో పేదలపై తీవ్ర ప్రభావం చూపుతుండ టంతో నిల్వలపై తనిఖీలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. దీంతో రంగంలోకి దిగిన విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ హరీష్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో సిబ్బంది రాష్ట్రవ్యాప్తంగా పలు షాపులను తనిఖీ చేసేందుకు 300 బృందాలు రంగంలోకి దిగి పలు ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు.



ఇందులో భాగంగా దాదాపు 715 హోల్‌సేల్ వ్యాపార సంస్థలు, 17 రైస్ మిల్లులు, 13 గోదాములు, 145 రిటైల్ దుకాణాలను పరిశీలించి మొత్తం 516 కేసులు నమోదు చేశారు. ధరల అసాధారణ పెరుగుదల, కృత్రిమ కొరత, అక్రమ నిల్వలకు సంబంధించి మొత్తం 5 ప్రత్యేక సందర్భాలను గుర్తించారు. ఈ తనిఖీల్లో ఇప్పటివరకు సుమారు రూ. 10.43 కోట్ల విలువైన నిత్యావసర సరుకులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో దాదాపు 160 టన్నుల బియ్యం, 2,018 మెట్రిక్ టన్నుల ధాన్యం, 830 కిలోల పప్పులు, 1,930 లీటర్ల వంట నూనె, 9.3 మెట్రిక్ టన్నుల పసుపు మరియు అక్రమ రవాణాకు సంబంధించిన 1,050 కిలోల సరుకులు ఉన్నాయి.

?నిత్యావసర వస్తువుల అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు, బ్లాక్ మార్కెటింగ్ వంటి అక్రమ కార్యకలాపాలపై నిఘా కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 14 నంతపురం జిల్లా అనంతపురం నగరంలో ఏడు మంది కి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అనంతపురం శాసనసభ్యులు దగ్గుబాటి ప్రసాద్ శనివారంపంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి సంక్షేమం మాత్రమే కాకుండా ప్రజలకు ఆపద సమయంలో సాయం అందించడంలో కూడా ముందున్నామని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన నేడు 37వ విడత సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 7 మంది లబ్ధిదారులకు 10 లక్షల 55 వేల 863 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారని అన్నారు. ఆపద సమయంలో ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్సలు పొందిన పేదలను సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నారన్నారు. తాజాగా 37వ విడతతో కలిపి ఇప్పటివరకు మొత్తం 759 మందికి 7,51 కోట్ల రూపాయల సహాయం అందించినట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో కోటి రూపాయలు కూడా అందించలేదన్నారు. ఓవైపు ప్రజల ఆరోగ్యంతో పాటు సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళు తున్నారన్నారు. గత ఐదేళ్లలో జగన్ రెడ్డి 10 లక్షల కోట్లు అప్పులు పెట్టి పోతే.. కూటమి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పింఛన్లు అందిస్తున్నారని చెప్పారు. మంత్రి నారా లోకేష్ చొరవతో 20లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. పుట్టపర్తి వంటి ప్రాంతానికి యుద్ధ విమానాలు తయారు చేసే పరిశ్రమ వచ్చిందన్నారు. ప్రస్తుతం సీఐఐ సదస్సులో పెద్ద ఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, మంత్రి నారా లోకేష్ గారి వలనే జరుగుతున్నాయని.. రానున్న రోజుల్లో ఏపీని దేశంలోనే నెంబర్-1 స్థానంలో నిలుపుతారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా చర్యలు

నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా, జరిగేలా పోలీసుల ప్రత్యేక నిఘా.. అనంతపురం జిల్లాలో తొలి విడతగా 13 మండలాల్లో నామినేషన్ల

స్వీకరణలి సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా.. ముందస్తు చర్యలు, ఫుట్ పెట్రోలింగ్, విజిబుల్ పోలీసింగ్

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలుఃి : జిల్లా ఎస్పీ పి. జగదీష్







అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం నవంబర్ 14 అనంతపురం జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నదని ఎవరైనా దౌర్జన్యాలకు బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ హెచ్చరించారురాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా అనంతపురం జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టింది. నామినేషన్ కేంద్రాల వద్ద అవసరమైన మేరకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్టమైన నిఘా కొనసాగించనున్నారు. తొలి విడతలో నామినేషన్లు జరిగే మండలాలు కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ : కళ్యాణదుర్గం, బ్రహ్మసముద్రం, కంబదూరు, శెట్టూరు, కుందుర్పి, రాయదుర్గం, డి.హీరేహాల్, బొమ్మనహాల్, కనేకల్, గుమ్మగట్ట. అనంతపురం రెవెన్యూ డివిజన్ : అనంతపురం రూరల్, ఆత్మకూరు, రాప్తాడు. నామినేషన్ల షెడ్యూల్లి నామినేషన్ల స్వీకరణలి : నవంబర్ 15 నుంచి 17 వరకు. నామినేషన్ల సమయంలి : ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎన్నికల నిబంధనలులి నామినేషన్ కేంద్రాల వద్ద ఎన్నికల అధికారులు, పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి.అభ్యర్థి, ప్రతిపాదకులు మరియు ఎన్నికల నిబంధనల ప్రకారం అనుమతించబడిన వ్యక్తులు మాత్రమే నామినేషన్ ప్రక్రియకు హాజరు కావాలి. నామినేషన్ కేంద్రాల వద్ద గుంపులుగా చేరడం, ర్యాలీలు నిర్వహించడం, నినాదాలు చేయడం, ప్రత్యర్థులను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడడం చేయరాదు. నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఆయుధాలు, కర్రలు లేదా ఇతర అభ్యంతరకర వస్తువులతో రావడానికి అనుమతి లేదు. అనిఎస్పీ జగదీష్ అన్నారు ట్రాఫిక్కు, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించే విధంగా వాహనాలను నిలిపివేయకూడదు. పోలీసులు సూచించిన ప్రదేశాల్లోనే వాహనాలను పార్కింగ్ చేయాలి. అభ్యర్థులు, వారి అనుచరులు వాగ్వాదాలు, ఘర్షణలకు దిగకుండా సంయమనం పాటించాలి. అని ఎస్పీ జగదీష్ సూచించారు ఎన్నికలను ప్రభావితం చేసే విధంగా మద్యం, నగదు లేదా ఇతర ప్రలోభాలను పంపిణీ చేయడం, ఓటర్లను బెదిరించడం వంటి చర్యలకు పాల్పడరాదు. అని ఎస్పీ జగదీష్ అన్నారు నామినేషన్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతలి నామినేషన్ కేంద్రాల వద్ద పరిస్థితిని బట్టి పోలీసు బందోబస్తు, పికెట్లు, ఫుట్ పెట్రోలింగ్, మొబైల్ పార్టీలను ఏర్పాటు చేపట్టడం జరిగింది. సమస్యాత్మక గ్రామాలు, గతంలో ఎన్నికల సమయంలో ఘర్షణలు జరిగిన ప్రాంతాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుంది. సీసీ కెమెరాలు, వీడియో రికార్డింగ్పై ప్రత్యేక దృష్టి ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, భద్రత కోసం నామినేషన్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, వీడియో రికార్డింగ్ వంటి ఏర్పాట్లను ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకుంటూ అమలు చేయనున్నారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా అభ్యర్థులకు అవసరమైన భద్రత కల్పించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా అధికారులను ఆదేశించింది. సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘాలి ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం, రెచ్చగొట్టే పోస్టులు, వ్యక్తిగత దూషణలు, వర్గాల మధ్య విద్వేషాలు పెంచే వ్యాఖ్యలు చేయరాదు. ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగించే పోస్టులు, ప్రచారంపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచనున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనకు తావులేదు ఎన్నికల సందర్భంగా ఎవరైనా కావాలనే ఉద్రిక్తతలు సృష్టించినా, ఘర్షణలకు పాల్పడినా, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని లిజిల్లా ఎస్పీ పి. జగదీష్ హెచ్చరించారు. ప్రజలు, అభ్యర్థులు, వారి అనుచరులు పోలీస్ శాఖకు సహకరించి నామినేషన్ల ప్రక్రియను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సహకరించాలని లిజిల్లా ఎస్పీ జగదీష్ కోరారు

ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

ఈ నెల 20వ తేదీ వరకు ప్రత్యేక పుస్తక ప్రదర్శనలు



అంకుశం న్యూస్ తిరుపతి నవంబర్ 14 టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీ వేంకటేశ్వర కేంద్రీయ గ్రంథాలయం మరియు పరిశోధన సంస్థలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ వేడుకల్లో భాగంగా చిన్నారులు, విద్యార్థులు, పాఠకుల్లో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు భారతీయ సనాతన ధర్మం, సాహిత్యం, సంస్కృతి, సంప్రదాయాలు, పోటీ పరీక్షలుపై అవగాహన కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్వేత డైరెక్టర్, వేంకటేశ్వర కేంద్రీయ గ్రంథాలయం మరియు పరిశోధన సంస్థ ఇన్చార్జి డా. వేమా వేంకటరత్నం మాట్లాడుతూ, టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర ఆదేశాలు, జేఈవోలు డా. ఎ. శరత్, ప్రభల గోపినాథ్ సూచనల మేరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నారులకు ఉపయోగపడే విజ్ఞానదాయకమైన, స్ఫూర్తిదాయకమైన పుస్తకాలతో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా టీటీడీ చేపడుతున్న సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ఇతిహాసాలు తదితర ఆధ్యాత్మిక గ్రంథాలను ప్రతిరోజూ ఒక్కో ప్రత్యేక అంశం ఆధారంగా ప్రదర్శనకు ఉంచుతున్నట్లు వివరించారు. వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులు, పాఠకుల్లో సృజనాత్మకత, విజ్ఞానం, అధ్యయన ఆసక్తిని ప్రోత్సహించేందుకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. వ్యాసరచన , క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు నవంబర్ 20వ తేదీన బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. టీటీడీ కల్పించిన ఈ సదవకాశాన్ని పాఠకులు, టీటీడీ విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు, దాతలు, గ్రంథాలయ అభిమానులు సద్వినియోగం చేసుకుని జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ప్రముఖ గ్రంథాలయ పితామహులకు ఘన నివాళి అంతకుముందు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రంథాలయ రంగానికి విశేష సేవలందించిన గ్రంథాలయ పితామహుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు, గ్రంథాలయ శాస్త్రవేత్త ఎస్.ఆర్. రంగనాథన్, టీటీడీ గ్రంథాలయం వ్యవస్థాపకులు డా. ఎక్కిరాల కృష్ణమాచార్య, అయ్యంకి వేంకటరామయ్య, శ్రీ పాతూరి నాగభూషణం చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఏఈవో శ్రీమతి అరుణాదేవి, సూపరింటెండెంట్ శ్రీమతి సుశీల, గ్రంథాలయ ఇన్చార్జి డా. బాలాజీ దీక్షితులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

అడ్వకేట్స్ ఎలెవన్ ఘన విజయం

అనంతపురం ఆర్టీసీపై 6 వికెట్ల తేడాతో గెలుపు

హసన్ విధ్వంసకర బ్యాటింగ్.. 11 బంతుల్లో 34 పరుగులు







అంకుశం స్పోర్ట్స్ అనంతపురం నవంబర్ 14: ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్--2026లో భాగంగా ఆంధ్రప్రదేశ్ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్టీటీ క్రీడా మైదానంలోని రాయలసీమ క్రికెట్ గ్రౌండ్లో శనివారం ఉదయం అడ్వకేట్స్ ఎలెవన్ అనంతపురం, ఏపీఎస్ఆర్టీసీ జట్ల మధ్య మ్యాచ్ నిర్వహించారు. టాస్ గెలిచిన అడ్వకేట్స్ ఎలెవన్ జట్టు తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్కు దిగిన అనంతపురం ఆర్టీసీ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 85 పరుగులు చేసింది. ఆర్టీసీ బ్యాటర్లలో షాషావలి 20, ఫణి 18, జోసెఫ్ 14 పరుగులు చేశారు. అడ్వకేట్స్ ఎలెవన్ బౌలర్లు దిలీప్, సతీష్ అద్భుతమైన బౌలింగ్తో ఆర్టీసీ బ్యాటర్లను కట్టడి చేశారు. దిలీప్ 3 వికెట్లు, సతీష్ 2 వికెట్లు, హుస్సేన్, మహేష్ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం 86 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన అడ్వకేట్స్ ఎలెవన్ జట్టు కేవలం 7 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. దీంతో 6 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. అడ్వకేట్స్ ఎలెవన్ బ్యాటర్ హసన్ విధ్వంసకర బ్యాటింగ్తో ఆకట్టుకున్నాడు. కేవలం 11 బంతుల్లోనే 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 34 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. సాయికిరణ్ 16 పరుగులు చేశాడు. అనంతపురం ఆర్టీసీ బౌలర్లలో సుబ్బు 2 వికెట్లు, నిశాంత్, గోపి చెరో వికెట్ సాధించారు. అద్భుతమైన బౌలింగ్తో ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే పరిమితం చేసి, దూకుడైన బ్యాటింగ్తో లక్ష్యాన్ని వేగంగా ఛేదించిన అడ్వకేట్స్ ఎలెవన్ జట్టు విజయంతో టోర్నమెంట్లో క్వాటర్ ఫైనల్స్ కు చేరుకుంది.

నేటి నుంచి పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ

-ఎంపీడీఓ బి.విజయలక్ష్మి



రాప్తాడు అంకుశం న్యూస్ నవంబర్ 14 మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కోసం మొత్తం 06 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో బి. విజయలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి కేంద్రానికి నియమితులైన రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల స్వీకరణను నిర్వహిస్తారని, అభ్యర్థులు ఈ నెల 15, 16, మరియు 17 తేదీల్లో తమ నామినేషన్లను దాఖలు చేయవచ్చన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు చెల్లించవలసిన డిపాజిట్ మొత్తాలను నిర్ణయించామన్నారు. దీని ప్రకారం గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ.1,500, ఇతర అభ్యర్థులు రూ.3,000 డిపాజిట్ చెల్లించాలని, అలాగే వార్డు సభ్యుడిగా పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ.500, ఇతర అభ్యర్థులు రూ.1,000చెల్లించాలన్నారు. కావున ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా సంబంధిత డిపాజిట్ మొత్తాలను నామినేషన్ దాఖలు చేసే సమయంలో చెల్లించాలని ఎంపీడీఓ కోరారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 14 ధర్మవరం కాకతీయ విద్యానికేతన్ నందు బాలల దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీన, జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున ఈ బాలల దినోత్సవం జరుపుకుంటాము ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నిర్మలదేవి మరియు డైరెక్టర్స్ పద్మ, శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు పిల్లలను ఉద్దేశించి, వారు మాట్లాడుతూ 'అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం. అని నేటి బాలలే రేపటి పౌరులు. ఈ సమాజాన్ని ఉన్నత స్థితిలో ముందుకు నడిపించే విధంగా ప్రతి ఒక్కరూ మొదటి నుండే ముందుకు సాగాలని వారు సూచించారు. నెహ్రూకి పిల్లలంటే చాలా ఇష్టం. అందుకనే ఆయన జన్మదినాన్ని పిల్లల పండుగగా 'బాలల దినోత్సవంగా' జరుపుకుంటారు. . ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అనేక రకాల పోటీలు నిర్వహించారు రన్నింగ్ రేస్ 100 మీటర్లు 200 మీటర్లు , కబడ్డీ, వాలీబాల్, కోకో , అనేక క్రీడలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ట్రోఫీలు, మెమెంటోలు, మెడల్స్ అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి నిర్మలదేవి, డైరెక్టర్లు సూర్యప్రకాశ్ రెడ్డి, పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు అందరూ పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు

ఎస్.ఆర్.కే ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఘన విజయం







ఆర్ట్స్ కాలేజీ పై 79 పరుగుల తేడాతో గెలుపు

అంకుశం స్పోర్ట్స్ అనంతపురం నవంబర్ 14: ఆంధ్రప్రదేశ్ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్డీటీ క్రీడా మైదానంలోని రాయలసీమ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్-2026లో భాగంగా శనివారం ఉదయం జరిగిన మ్యాచ్‌లో ఎస్.ఆర్.కే ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ జట్టు 79 పరుగుల తేడాతో ఆర్ట్స్ కాలేజీ జట్టుపై ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్.ఆర్.కే ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 176 పరుగులు సాధించింది. జట్టు బ్యాటర్ రాము 25 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 46 పరుగులు చేసి అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచాడు. వంశీ 29 పరుగులు, మారుతి 25 పరుగులతో రాణించారు. ఆర్ట్స్ కాలేజీ బౌలర్లలో జయప్ప 3 వికెట్లు, శ్రీనివాసులు ఒక వికెట్ పడగొట్టారు. అనంతరం 177 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన ఆర్ట్స్ కాలేజీ జట్టు ఎస్.ఆర్.కే ఎడ్యుకేషన్ బౌలర్ల ధాటికి 97 పరుగులకే ఆలౌట్ అయింది. శ్రీనివాస్ 24 పరుగులు మినహా మిగిలిన బ్యాటర్లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. ఎస్.ఆర్.కే ఎడ్యుకేషన్ బౌలర్లలో లాలు 3 వికెట్లు పడగొట్టగా, నల్లప్ప, శేషు, నందు చెరో రెండు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. దీంతో ఎస్.ఆర్.కే ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ జట్టు 79 పరుగుల తేడాతో విజయాన్ని అందుకుంది.

అఖిలభారత కిసాన్ సభ ఏఐకేఎస్ 36వ జాతీయ మహాసభ లను జయప్రదం చేయండి...

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపు

అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 14 అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో గరడంపల్లి గ్రామంలోశనివారం ఆనందమ్మ మహిళ రైతు తో జెండా ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న ఉపాధ్యక్షులు ఏ మారుతి మాట్లాడుతూ అఖిల భారత కిసాన్ సభ 36వ మహాసభలు నల్గొండ జిల్లాలో15.11.2026 నుంచి 18.11.2026 వరకు వేలాది మంది రైతులతో మహాసభలు జరుగుతున్నాయని మహాసభలకు ప్రతి ఒక్క రైతులు మహిళా రైతులు కదలి రావాలని పిలుపునివ్వడం జరిగినది ముఖ్యంగా శ్రీ సత్య సాయి జిల్లాలో రైతాంగాన్ని ఆదుకోవడం కోసం కరువు సహాయం చర్యలను వెంటనే చేపట్టాలని 25వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించి ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని చెరువులను పూర్తిస్థాయిలో నీటితో నింపాలని ప్రతి చెరువుకు పిల్ల కాలువలను ఏర్పాటు చేయాలని నష్టపోయిన రైతాంగానికి పంట నష్టపరిహారం వెంటనే అందించాలని రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని పంటల సాగు కోసం సాగు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని ఉపాధి హామీ గ్రామీణ పథకమును 200 రోజులకు పెంచాలని కూలి రేట్లను 600 రూపాయలకు పెంచాలని గ్రామీణ ప్రాంతాలలో గడ్డి కేంద్రాలను ఏర్పాటు చేయాలని తాగునీరు సాగునీరు అందించాలని మొదలగు ప్రధానమైన సమస్యల పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడానికి మహాసభలను జయప్రదం కోసం ప్రతి ఒక్కరూ కదలి రావాలని వారు పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ చేనేత కార్మిక సంఘం నాయకులు ఎస్హెచ్ భాష ,జె.వి రమణ రైతు సంఘం నాయకులు చంద్రశేఖర్ , చంద్రాయుడు, నారాయణ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఉరవకొండలో ప్రారంభమైన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

అంకుశం న్యూస్ ఉరవకొండ నవంబర్ 14 : ఉరవకొండలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించినట్లు గ్రంథాలయ శాఖ అధికారి ప్రతాపరెడ్డి తెలిపారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి గ్రంథాలయాధికారి మాట్లాడుతూ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న అపార పుస్తకసంపదను ప్రతిఒక్కరు ఉపయోగించుకోవాలని, ఎక్కడ అందుబాటులో లేని పురాతన పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రంథాలయాన్ని గ్రంథాలయ ఉద్యమకారులైన గాడిచర్ల హరిసర్వోత్తమరావు, ఎస్. ఆర్. రంగనాథన్, కల్లూరు సుబ్బారావు, అయ్యాంకి వెంకటరమణయ్య మొదలగువారి కృషి వల్లనే ఈ రోజు ఇన్ని గ్రంథాలయాలు ఏర్పడ్డయని తెలిపారు.అలాగే తాను సాహిత్యం మీద మక్కువ గ్రంథాలయం ద్వారానే పెరిగిందని, ప్రతి పుస్తకానికి ఒక పాఠకుడు ఉండాలని అని, టెక్నాలజీ ఎంతపెరిగిన పుస్తకం విలువ ఇంకా తగ్గలేదని తెలియజేసారు. అలాగే విద్యార్థిని, విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు అన్ని రకాల పుస్తకాలు చదవాలని,ఏ ఒక్క పుస్తకం తక్కువ కాదని చిన్న పుస్తకం చదవడం ద్వారా కూడా ఎంతో జ్ఞానం సంపాదించవచ్చని తెలియజేసారు.ఈ గ్రంథాలయ వారోత్సవాలు నవంబర్ 14 నుండి 20 వరకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తామని, ప్రతి ఒక్క విద్యార్థి ఆసక్తిగా పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్ధప్ప, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



రాప్తాడు నియోజకవర్గంసర్పంచ్ అభ్యర్థుల ఎంపికపై కసరత్తులి

అనంతపురం, వెంకటాపురం క్యాంప్ కార్యాలయాల్లో సుదీర్ఘ సమీక్ష
ఎమ్మెల్యే సునీతను మర్యాదపూర్వకంగా కలిసిన రాప్తాడు జడ్పీటీసీ జయలక్ష్మి

అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 14 రాప్తాడు నియోజకవర్గంలో జరగనున్న పంచాయతీ ఎన్నికలలో విజయమే లక్ష్యంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సర్పంచ్ అభ్యర్థుల ఎంపికపై కసరత్తును మరింత వేగవంతం చేశారు. శనివారం అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంతో పాటు రామగిరి మండలం వెంకటాపురంలోనూ ఆయా మండల, గ్రామ స్థాయి ముఖ్య నాయకులతో గ్రామాల వారీగా సమావేశమై చర్చలు జరిపారు. నియోజకవర్గ పరిధిలోని అనంతపురం రూరల్, ఆత్మకూరు, రాప్తాడు, రామగిరి, కనగానపల్లి మరియు చెన్నేకొత్తపల్లి మండలాలలోని పంచాయతీలకు సంబంధించి సర్పంచ్ అభ్యర్థుల ఎంపికపై నాయకులతో చర్చించారు. ఈ సమావేశాలలో అభ్యర్థుల ఎంపికకు సంబంధించి పలు కీలక అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. ప్రధానంగా ఆయా పంచాయతీల రిజర్వేషన్లను బట్టి రేసులో ఎవరెవరు ఉన్నారు, క్షేత్రస్థాయిలో ఎవరైతే బలమైన అభ్యర్థి అవుతారు అనే దానిపై ఆరా తీశారు. అంతేకాకుండా గత ఐదేళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన విధేయత, నాయకుల సీనియారిటీతో పాటు పార్టీలో ఉత్సాహంగా పనిచేస్తున్న యువతకు అవకాశం కల్పించే అంశాలపై కూడా చర్చించి అభిప్రాయాలు సేకరించారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ, పార్టీలో ఎక్కడా విభేదాలకు తావులేకుండా బలమైన అభ్యర్థులను బరిలోకి దింపేలా ఎమ్మెల్యే సునీత దిశానిర్దేశం చేశారు. అంతకుముందు, ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో రాప్తాడు మండల జడ్పీటీసీగా ఘనవిజయం సాధించిన జయలక్ష్మి అనంతపురం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జయలక్ష్మి గారిని ఎమ్మెల్యే అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు మనపై ఎంతో నమ్మకంతో పెట్టిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి, నిరంతరం ప్రజాసేవలో భాగమవ్వాలని సూచించారు. ఈ సమావేశాలలో ఆరు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గ్రంథాలయ పోటీలలో విద్యార్థులు భాగస్వాములు కావాలి



రాప్తాడు అంకుశం న్యూస్ నవంబర్ 14 ?59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం రాప్తాడు శాఖా గ్రంథాలయములో బాలల దినోత్సవాన్ని గ్రంథాలయ శాఖ అధికారి శంకర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మొదటగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శాఖా గ్రంథాలయ అధికారి బి. శంకర్ విద్యార్థులతో మాట్లాడుతూ.. గ్రంథాలయ వారోత్సవాలలో నిర్వహిస్తున్న వివిధ పోటీలలో ప్రతి ఒక్క విద్యార్థి ఉత్సాహంగా పాల్గొని, ఈ వారోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీటీవీ నిఘాతో 40 గ్రాముల బంగారు కడియం గుర్తింపు

భక్తురాలికి సురక్షితంగా అప్పగింత



అంకుశం న్యూస్ తిరుమల నవంబర్ 14 తిరుమలలో శ్రీవారి దర్శనానికి వచ్చిన హైదరాబాద్‌కు చెందిన భక్తురాలు శ్రీపాద రాజ శృతి ప్రసాదం పంపిణీ కేంద్రం సమీపంలోని తాగునీటి పాయింట్ వద్ద అనుకోకుండా పోగొట్టుకున్న సుమారు 40 గ్రాముల బంగారు కడియాన్ని శుక్రవారం పోగొట్టుకున్నారు. టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ సిబ్బంది సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా గుర్తించి, తిరిగి ఆమెకు అందజేశారు. భక్తురాలి చేతి నుంచి కడియం జారిపడిన విషయాన్ని వెనుక ఉన్న కొంతమంది భక్తులు గుర్తించి తీసుకున్నారు. ఈ ఘటనను కమాండ్ కంట్రోల్ సిబ్బంది సీసీటీవీ కెమెరాల ద్వారా గుర్తించి వెంటనే అప్రమత్తమయ్యారు. టీటీడీ సీవీఎస్వో కె.వి. మురళీకృష్ణ ఆదేశాల మేరకు, విజిలెన్స్ అధికారి (వీజీఓ) సురేంద్ర పర్యవేక్షణలో కమాండ్ కంట్రోల్ ఏవీఎస్వో వెంకటరమణ, సిబ్బంది సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించి కడియాన్ని గుర్తించారు. అనంతరం అసలు యజమానురాలైన భక్తురాలికి అప్పగించినట్లు ఏవీఎస్వో వెంకటరమణ తెలిపారు. తన విలువైన బంగారు కడియం తిరిగి లభించడంతో భక్తురాలు ఆనందం వ్యక్తం చేస్తూ టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ఇంటికి నీరు అందించడమే తమ లక్ష్యం

మాజీ జెడ్పీటిసి రామలింగారెడ్డి



బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ నవంబర్ 14 ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడమే తమ లక్ష్యం అని టిడిపి మాజీ జెడ్పీటిసి రామలింగారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం కొండాపురం గ్రామంలో ప్రజల కోసం బోరును వేశారు. బోరులో పెద్ద సంఖ్యలో నీరు పడింది. దీంతో కొండాపురం గ్రామ ప్రజలు మంచినీటి కష్టాలు తీరుతాయని మాజీ జెడ్పీటిసి రామలింగారెడ్డి తెలిపారు. గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అభ్యర్థి సాకే రామకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీలపై దాడులు అరికట్టాలి

జేఏసీ సాకే హరి



అంకుశం న్యూస్ రాయదుర్గం నవంబర్ 14.. దళిత,గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి అన్నారు.శనివారం రాయదుర్గం పట్టణ సీఐ దేవానంద్ ను కలసి ఎస్సీ, ఎస్టీలపై దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. సెప్టెంబర్ 22న పట్టణంలోని కోతి గుట్టలో అనుమానస్పదంగా మృతి చెందిన హరిజన మల్లేష్ మరణంపై సమగ్ర విచారణ జరపాలని తెలిపారు. అలాగే దళిత,గిరిజనుల పట్ల నేటికీ కుల వివక్షత చూపుతున్న చర్యలు లేవన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అంటరానితనం కనబరచడం దుర్మార్గమన్నారు. స్వసంత్రం దేశంలో దళిత గిరిజనులపై తీవ్రమైన అణచివేత,దోపిడీ పీడనలకు గురి కావడం జరుగుతోందన్నారు.దుర్మార్గమైన కుల వివక్షతలకు వ్యతిరేకంగా చట్ట చట్ట ప్రకారం పోరాడుతామన్నారు. పోలీసు,రెవెన్యూ,ప్రజా ప్రతినిధులు సమిష్టిగా గ్రామీణ ప్రాంతాల్లో కుల వివక్షతను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిసే విధంగా సామాజిక చైతన్య సదస్సులు నిర్వహించాలని కోరారు.కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ ఉలిగప్ప, సీనియర్ నాయకులు మర్దానప్ప, ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గోవిందు, బాధితులు మల్లికార్జున ఈశ్వరు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు